క్లుప్తంగా

జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ అర్బన్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 9న జరగనున్న 74వ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు మానుకోట జిల్లా కేంద్రం నుంచి అడెపు చంద్రశేఖర్ ఎంపికయ్యాడు. జూనియర్ నేషనల్‌లో తెలంగాణ నుంచి పాల్గొంటారని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, కోచ్ కుమారస్వామి బుధవారం తెలిపారు. అసోసియేషన్ సభ్యులు చీకటి చంద్రయ్య, ప్రసాద్‌రెడ్డి, రామన్నచ రమణ, యాకయ్య, శ్రీనివాస్ అభినందించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

గూడూరు: ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ సమాజానికి, శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె.బాబూరావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని సర్కిల్ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన పెసరు శివ, పోనుగోడుకు చెందిన వర్లుకొండ రఘు, తిమ్మాపురానికి చెందిన కుసుమ మల్లేష్ అనే వ్యక్తులు సమాజానికి విఘాతం కల్గిస్తూ, ప్రజలను భయపెట్టే విధంగా ప్రవర్తించగా, వారిపై పలు కేసులు నమోదైనట్లు సీఐ తెలిపారు. దీంతో పైముగ్గురిపై రౌడీషీటర్లుగా కేసులు నమోదు చేసినట్లు సీఐ బాబూరావు పేర్కొన్నారు.

వర్షానికి కూలిన చెట్టు



కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై మంగళవారం కురిసిన వర్షానికి భారీ వృక్షం కూలి రోడ్డుపై అడ్డంగా పడింది. దీంతో తట్టుపల్లి గ్రామానికి అంబులెన్స్ వెళ్లాల్సి ఉండగా రోడ్డుపై చెట్టు కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తట్టుపల్లి గ్రామం నుంచి 108 వద్దకు ఆటోలో వ్యక్తులను తీసుకువచ్చి అంబులెన్స్‌లో పంపించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం వీరారం, దంటకుంటతండా, స్టేజితండా, తానంచర్ల రెవెన్యూ పరిధిలో బీఆర్ఎస్ ఎంపీటీసీతోపాటు పార్టీకి చెందిన వందలాది మంది కార్యకర్తలు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాక్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, గుగులోతు రవి, పాశం నరేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బుర్ర నవీన్, హరిసింగ్ పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

మహబూబాబాద్ అర్బన్: క్రీడాకారులకు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డబ్ల్యూడీసీఏ జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్ది ప్రవీణ్, చాగంటి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ క్యాంపులను బుధవారం వారు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ అజయ్‌సారథిరెడ్డి, సీనియర్ క్రీడాకారులు విజయ్ కుమార్‌రెడ్డి, సదాశివ, అభినావ్, కుమార్, వినయ్, పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం

బయ్యారం: పార్లమెంట్ ఎన్నికల వేళ మంగళవారం రాత్రి బయ్యారం మండల కేంద్రంలోని ఓ ఇంట్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు ఎన్నికల ప్రచారం ముగించిన అనంతరం తమ నాయకుడి ఇంటి వద్ద సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కూర్చున్న ఓ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడికి వీడియోకాల్ చేశాడు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు నాయకులు ఆ ఇంటి వద్దకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీలోకి రావాలంటే తమ పార్టీలోకి రావాలని సంభాషించుకున్నట్లు సమాచారం. ఈక్రమంలో బీఆర్ఎస్ నాయకుడిని కాంగ్రెస్ నాయకుడు దూషించడంతో దాడి చేసుకున్నట్లు తెలిసింది. అనంతరం కాంగ్రెస్ నాయకుల మౌఖిక ఫిర్యాదు మేరకు గార్ల–బయ్యారం సీఐ రవికుమార్ బీఆర్ఎస్‌కు చెందిన ఇరువురు నాయకులను తెల్లవారుజామున పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాగా ఓ ప్రజాప్రతినిధి జోక్యంతో వారిని బయటకు పంపినట్లు చర్చనీయాంశంగా మారింది. కాగా ఈ విషయంపై గార్ల–బయ్యారం సీఐ రవికుమార్‌ను వివరణ కోరగా గొడవ జరుగుతుందని తెలిసి తమ సిబ్బంది వెళ్లారని, తమకు ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

గూడూరు: ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ కె. బాబూరావు అన్నారు. మండలంలోని అప్పరాజ్‌పల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఎస్పీ ఆదేశాల మేరకు గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

● ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్

కురవి: పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మండల కేంద్రంతోపాటు బీబీనాయక్ తండా, కందికొండ, సూదనపల్లి, తట్టుపల్లి, నేరడ, కురవి, నల్లెల్ల, తిర్మలాపురం, మోద్గులగూడెం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కురవికి చెందిన మాజీ ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల జేఏసీ నేత వెంకటేశ్ చౌహాన్, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్‌నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్, జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, రజనీకాంత్, ఎర్ర నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు సీపీఎం మద్దతు ఇచ్చి గెలిపిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు అన్నారు

నెల్లికుదురు: బలరాంనాయక్ మచ్చలేని మహానాయకుడు అని, ఆయన గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రాజులకొత్తపల్లి, రామన్నగూడెం, భగ్నతండా, మధనతుర్తి, కాచికల్, మునిగలవీడు, హేమ్లా తండా గ్రామాలల్లో స్థానిక నాయకులతో కలసి



నెల్లికుదురు: రామన్నగూడెంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, నాయకులు కాసం లక్ష్మారెడ్డి, బూండ్ల శ్రీను, బాలాజీ, సత్యపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

డోర్నకల్: బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ చైర్మన్ వీరన్న ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుమేర్‌చంద్‌జైన్, నాయకులు ఎల్లావుల హరికృష్ణ, తాళ్లూరి హనుమంతరావు, భాస్కర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ప్రజల మనిషి బలరాం నాయక్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డులో బుధవారం ప్రచారం నిర్వహించారు. 16 వార్డులో టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మంలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. 14వ వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శోభన్ బాబు, కుమార్, రామాచారి, సతీష్, నరసింహారావు, కృష్ణారెడ్డి, ఎండి నాసర్, బండి శ్రీహరి, సత్యం, లాలయ్య, విజయ్, ఎస్కే.గఫూర్, నర్సిరెడ్డి, సుమన్, వెంకన్న, సతీష్, బుచ్చమ్మ, కవిత, బుజ్జి వెంకన్న పాల్గొన్నారు.



గార్ల: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

గూడూరు: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాధ, తండ యాకాంబ్రంగౌడ్, కుమారస్వామి పాల్గొన్నారు.

గార్ల: బలరాంనాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజలను కోరారు. బుధవారం గార్ల పట్టణంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, గుండా వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీపీ బట్టు నాగరాజు, మండల అధ్యక్షుడు రామారావు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కురవి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మహబూబాబాద్ అర్బన్: బలరాంనాయక్‌ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ కార్యదర్శి గండు కార్తిక్ గౌడ్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రవీంద్రచారి, సుదర్శనచారి, రవి, పాపచారి, మహేష్ పాల్గొన్నారు.

కేసముద్రం: బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమీనాపురం గ్రామశివారు సప్పిడి గుట్టతండాజీపీ, జంగమయ్యబోడు తండాలో ప్రచారం నిర్వహించారు.

బీజేపీతోనే దేశ రక్షణ

తొర్రూరు: బీజేపీ అధికారంలోకి వస్తేనే దేశానికి రక్షణ ఉంటుందని పార్టీ క్రమశిక్షణా సంఘం రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నేడు(గురువారం) తొర్రూరులో జరిగే బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తక్కెళ్లపల్లి రాజేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి ధర్మారావు మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి, నాయకులు పూసాల శ్రీమాన్, పల్లె కుమార్, సురేష్, కొలుపుల శంకర్, దొంగరి మహేందర్, రంగు రాములు, సాయిని ఝాన్సీ పాల్గొన్నారు.

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

దంతాలపల్లి: అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి, ఎలాంటి తరుగులేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగు లింగన్న అన్నారు. మండలంలోని గున్నెపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ సర్వన్, కొమురయ్య, సోమయ్య, ఉమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

తొర్రూరు: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దళిత రత్న గుండాల నర్సయ్య పార్టీని వీడి బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో నర్సయ్య కాంగ్రెస్‌లో చేరారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి

తొర్రూరు/మహబూబాబాద్ అర్బన్: టెట్ వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ. మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. బుధవారం నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోబానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష వివాధాన్ని పరిష్కరించడంలో విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యం వహించాడన్నారు. అర్ధాంతరంగా నిలిచిన పదోన్నతుల కొనసాగింపునకు ఆటంకంగా మారిన టెట్ సమస్య పరిష్కారం చేయలేదన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న షేక్ యాకూబ్

నాగ మల్లయ్య, బిక్షపతి, వెంకటేశ్వర్లు, యాకూబ్, రమేష్, అజయ్, యాకయ్యలు, సంజీవ, ప్రవీణ్, నాయకులు రాజశేఖర్, హరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మాదిగలకు న్యాయం



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ

నెహ్రూసెంటర్: బీఆర్ఎస్‌తోనే మాదిగ, మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం సాధ్యమని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదిగలను విస్మరించిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. దళితబంధు, మూడెకరాల భూమి వంటి పథకాలను ప్రవేశపెట్టి దళితుల అభ్యున్నతికి కేసీఆర్ పాటుపడ్డారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకుండా కాలయాపన చేసిన బీజేపీ, మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. సామాజిక న్యాయాన్ని పాటించే బీఆర్ఎస్‌క ఎమ్మార్పీఎస్ మద్దతు ఇస్తుందని, మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో పొట్టపెంజర రమేష్, ఇల్లందుల రాజేష్‌ఖన్నా, ధర్మారపు శ్రీకాంత్, వెంకన్న, శోభన్, అనిల్, సత్యరాజ్, అజయ్, ఆశిష్, శ్రీనాథ్, రాము పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక కవితను గెలిపించండి

నెహ్రూసెంటర్: ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను లక్ష మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుతూ బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గద్దె రవి, గోగుల రాజు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్

మహబూబాబాద్ రూరల్: బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధికి మారుపేరు అని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మాలోత్ కవితను మరోసారి ఎంపీగా గెలిపించాలని కోరుతూ మహబూబాబాద్ మండలంలోని చోక్ల తండా, రేగడి తండా గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, కేఎస్ఎన్ రెడ్డి, అశోక్, సునీత పాల్గొన్నారు.

నెల్లికుదురు: మానుకోట ముద్దు బిడ్డ కవితను అధిక మెజార్టీతో గెలిపించాలని కవిత కూతురు మహతి బుధవారం స్థానిక నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు



నెహ్రూసెంటర్: సమావేశంలో మాట్లాడుతున్న రాంమోహన్‌రెడ్డి

శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నల్లాని నవీన్‌రావు, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మాలోతు కవితను గెలిపించాలని రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న అన్నారు. మండలంలోని మట్టెవాడ శివారు నేలవంచలో బుధవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు జలగం సంపత్‌రావు, ఎంపీటీసీ రేగ ప్రవళిక, ఈసం సుజాత, భూపతిరావు, సాగర్‌రావు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంతోపాటు సీరోలు, కురవి మండలాల్లోని అన్ని గ్రామాల్లో మాలోత్ కవిత విజయం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాదె నాగన్న, సాంబశివరావు, నాగిరెడ్డి, వెంకన్న, వినోద్, వీరన్న పాల్గొన్నారు.

కవితను గెలిపించుకోవాలి

మరిపెడ రూరల్: మాలోతు కవితను భారీ



నెల్లికుదురు: ఇనుగుర్తిలో ప్రచారంలో భాగంగా హోటల్‌లో పూరీ కాలుస్తున్న మహతి



మహబూబాబాద్ రూరల్: ప్రచారం చేస్తున్న శంకర్ నాయక్

మెజార్టీతో గెలిపించుకోవాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గుడిపూడి నవీన్‌రావు, అచ్చుత్‌రావు, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ సభ్యురాలు శారద, వైస్ ఎంపీపీ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

పొట్టకూటి కోసం వచ్చి.. రోడ్డు ప్రమాదంలో మృతి

నెల్లికుదురు: రాజస్థాన్ నుంచి పొట్టకూటి కోసం వచ్చిన వ్యక్తి ఆ మరునాడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం సాయిలా గ్రామానికి చెందిన జయంతిలాల్ (25) మండల కేంద్రంలోని హోటల్‌లో పనిచేసేందుకు ఇటీవలే కూలీగా చేరాడు. ఈ క్రమంలో హోటల్‌లో బట్టీ కాలడానికి చెక్కపొట్టు తేవడం కోసం హోటల్ యజమాని మోటార్ సైకిల్‌పై అదే హోటల్‌లో పని చేస్తున్న నర్పట్, జయంతిలాల్ నర్సింహులపేట మండలం కొమ్ముల వంచ గ్రామానికి బయదేరారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పరిధిలోని మలుపు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. క్షతగాత్రులను తొర్రూరు ఆస్పత్రికి తరలిస్తుండగా జయంతిలాల్ మృతి చెందాడు. నర్పట్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స పొందుతున్నాడు. హోటల్ యజమాని పురోహిత్ కల్యాణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

విద్యుత్ షాక్‌తో ఒకరు..

నర్సింహులపేట: మండలంలోని జయపురం గ్రామానికి చెందిన చుక్క జాఫర్(25) విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. వెంకన్న ఇంటిపై ఉన్న రేకులు ఈదురు గాలులకు లేవడంతో బుధవారం వాటిని సరిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఇంటిపైన ఉన్న విద్యుత్ తీగలు రేకులకు తగలడంతో ప్రమాదవశాత్తు షాక్ గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జాఫర్ మృతి చెందాడు.

విద్యుదాఘాతంతో జీవాలు..

కేసముద్రం: గాలిదుమారానికి తెగిపడిన విద్యుత్ తీగలకు తాకిన ఎద్దు, ఆవు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన మండలంలోని మర్రితండాజీపీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన వాంకుడోతు సతీష్ అనే రైతుకు చెందిన ఎద్దు, వాంకుడోతు శ్రీనుకు చెందిన ఆవు పంటపొలాల వైపునకు మేతకు తీసుకెళ్లారు. కాగా మంగళవారం వీచిన గాలిదుమారానికి తెగిపడిన విద్యుత్ తీగలకు, అటుగా వెళ్లిన ఎద్దు, ఆవు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలంటూ బాధిత రైతులు వేడుకున్నారు.

కారుపై విరిగిపడిన తాటి చెట్టు డ్రైవర్, మరో ఐదుగురికి గాయాలు



కేసముద్రం: గాలిదుమారంతో తాటిచెట్టు విరిగి రోడ్డుపై వెళ్తున్న కారుపై పడటంతో, అందులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలైన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండలానికి చెందిన 5గురు వ్యక్తులు, గూడూరు మండలం రాజన్‌పల్లికి చెందిన డ్రైవర్ వేణుతో కలసి ఏపీలోని మారేడుమిల్లి వద్దకు కారులో వెళ్లారు. తిరిగి కేసముద్రంకు బయలుదేరారు. ఈక్రమంలో మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామసమీపంలో ఒక్కసారిగా గాలిదుమారానికి తాటిచెట్టు విరిగి కారుపై పడింది. దీంతో ధ్వంసమైన కారు అదుపుతప్పి రోడ్డు దిగి పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. ఈఘటనలో గూడూరు మండలానికి చెందిన డ్రైవర్ వేణు అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా, కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్, మహముద్‌పట్నం, కాట్రపల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన 5గురు వ్యక్తులకు స్వల్పగాయాలయ్యాయి. దీంతో వారిని మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

ఘన నివాళి

మహబూబాబాద్ అర్బన్: ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ ప్రధాత జాన్ హెన్రీ డ్యునాంట్ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరికిపండ్ల అశోక్, శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

కేసు నమోదు

గార్ల: మండలంలోని సేరిపురం పంచాయతీ మర్రిగూడెం గ్రామానికి చెందిన గూగులోత్ వీరు ఇంట్లో అక్రమంగా గుడుంబా విక్రయిస్తుండగా అతని వద్ద నుంచి 6లీటర్ల గుడుండాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ బుధవారం తెలిపారు.

ఎన్‌డీఏ మిత్రపక్షాలను ఓడించాలి

బయ్యారం: పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డీఏ దాని మిత్రపక్ష పార్టీల అభ్యర్థులను ఓడించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సనప పొమ్మయ్య అన్నారు. బుధవారం బయ్యారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

పాఠశాలలో చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని హనుమంతునిగూడెం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. పుస్తకాలు, పెన్నులు, బల్లాలు, కుర్చీలు, ఇతర సామగ్రితో కలిపి సుమారు రూ.50 వేల విలువగల వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. చోరీ ఘటనపై హెచ్‌ఎం అజ్మీరా హల్య టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వాహనాల తనిఖీ

కురవి: మండల కేంద్రం శివారులోని జాతీయ రహదారిపై కురవి ఎస్సై బి.గోపి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు విస్తృతంగా బుధవారం చేపట్టారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో రెండు జాతీయ రహదారులపై వాహనాలను తనిఖీలు చేపట్టారు.

ఉపాధి పని వద్ద స్పృహ తప్పిన వృద్ధురాలు

కురవి: సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలోని మామిండ్ల చెరువు జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో బుధవారం అదే గ్రామానికి చెందిన కూలి తుమ్మ మల్లమ్మ ఎండకు స్పృహ తప్పి కిందపడిపోయింది. అక్కడే ఉన్న కూలీలు మంచినీళ్లు తాగించారు. వెంటనే ఆమెను ఇంటికి పంపించారు.

ఉపాధి పనుల పరిశీలన

బయ్యారం: వ్యవసాయరంగానికి ఉపాధి హామీ పథకం పనులను వర్తింపజేయడం వలన రైతులకు మేలు జరుగుతుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు అన్నారు. బయ్యారం సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సంఘం ప్రతినిధి బృందం బుధవారం పరిశీలించింది.

రోడ్‌షోను విజయవంతం చేయాలి

డోర్నకల్: డోర్నకల్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్‌కవిత గురువారం నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కత్తెరసాల విద్యాసాగర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉదయం 8.30 గంటలకు బైపాస్ రోడ్డు వద్ద 300 వందల ద్విచక్రవాహనాలతో మాలోత కవిత రోడ్‌షో ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో యశోధర్‌జైన్, వీరన్న, సతీష్‌కుమార్, కుమార్ పాల్గొన్నారు.

మురళీకృష్ణను గెలిపించాలి

కేసముద్రం/గార్ల: మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న, పార్టీ మండల కార్యదర్శి సక్రు బుధవారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

తొర్రూరు: జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు పట్టణానికి చెందిన పస్తం స్వామి, వెలికట్ట గ్రామానికి చెందిన వెల్తూరి విక్రమ్‌లు ఈజీ మనీ కోసం దొంగతనాలకు తెరతీశారు. తాజాగా పలు ప్రాంతాల్లో ఖరీదైన బైక్‌లను దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

బెల్లం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో రూరల్ సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు దీపిక, గోపి, శివ, పోలీసు సిబ్బంది బుధవారం తనిఖీలు నిర్వహించారు. అనంతారం గ్రామం సమీపంలో 50 కిలోల నల్లబెల్లం, 10 కిలోల పటికను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రవినాయక్

బయ్యారం: కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా భూక్య రవినాయక్‌ను నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నియామక పత్రం అందజేశారు.

బీఎస్పీని గెలిపించండి



కేసముద్రం: రాజ్యాంగ పరిరక్షణ కోసం బీఎస్పీని గెలిపించాలని ఎంపీ అభ్యర్థి కోనేటి సుజాత కోరారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డు నుంచి అంబేద్కర్‌సెంటర్ వరకు, అనంతరం చైతన్య నగర్, బేరువాడ గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. పలుచోట్ల కూలీ పనులు చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తూ వినూత్న ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్, జిల్లా అధ్యక్షుడు ఈసంపెల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీను, అసెంబ్లీ ఇన్‌చార్జ్ బుచ్చిరాములు, కిరణ్, రాజేష్, రవి పాల్గొన్నారు.

గార్ల: కోనేటి సుజాత గెలుపు కోరుతూ బుధవారం గార్లలో బీఎస్పీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, రవి, మహేందర్, శాంతమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.